సాక్షి విజయనగరం

శనివారం । 16 । ఆగస్టు । 2025



కొత్తవలసను ముంచెత్తిన వాన

కొత్తవలస మండలంలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది. - 8లో



అనుమానాస్పదంగా ఎలక్ట్రీషియన్ మృతి

భార్యతో గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. - 8లో



ఎక్సైజ్ అధికారులకు ప్రశంసాపత్రాలు

ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. - 8లో

న్యూస్‌రీల్

మండల సమాఖ్యకు జాతీయ స్థాయి అవార్డు



కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న, గంట్యాడ మండల సమాఖ్య అధ్యక్షురాలు, ఏపీఎం

గంట్యాడ: గంట్యాడ మండల సమాఖ్యకు జాతీయ స్థాయి ఆత్మనిర్భర్ భారత్ సంఘటన్ అవార్డు వరించిన విషయం తెలిసిందే. ఈ మేరకు న్యూఢిల్లీలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పూస భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆ శాఖ మంత్రి శివజార్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా సమాఖ్య అధ్యక్షురాలు కర్రి అనసూయమ్మ, కార్యదర్శి కంటిపాక సీతమ్మ, ఏపీఎంలు కోరుకొండ సులోచన దేవి, శ్రీనివాస్, ఏపీ సెర్ప్ అదనపు సీఈఓ ఆర్.శ్రీరాములునాయుడు అవార్డును అందుకున్నారు. అవార్డు కింద జ్ఞాపిక, సర్టిఫికెట్, రూ.3లక్షల చెక్కు ఇచ్చినట్టు సమాఖ్య సభ్యులు స్థానిక విలేకరులకు తెలిపారు.

పైడితల్లికి అరటిపండ్లతో అలంకరణ



విజయనగరం టౌన్: శ్రావణమాసం నాలుగో శుక్రవారం సిరుల తల్లి, ఉత్తరాంధ్రుల ఇలవేల్పు పైడితల్లి అమ్మవారిని వనంగుడిలో అరటిపండ్లతో అలంకరించారు. ఆలయ అర్చకుడు నేతేటి ప్రశాంత్, వేదపండితులు వెలువలపల్లి నరసింహమూర్తి ప్రత్యేక పూజలు చేశారు. పండ్లను నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో జెండా పండగ



జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైమ్: స్థానిక ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్పీ వకుల్ జింద్ ముఖ్యఅతిథిగా హాజరై సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, ఏఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డీఎస్పీలు పి.శ్రీనివాసరావు, జి.భవ్యారెడ్డి, ఎస్.రాఘవులు, ఆర్.గోవిందరావు, ఎం.వీరకుమార్, పలువురు సీఐలు పాల్గొన్నారు.

గాజుల అలంకరణలో విజయసాగర దుర్గ



శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా విజయనగరం జిల్లా కేంద్రంలోని గూడ్స్‌షెడ్ రోడ్డులో కొలువై ఉన్న విజయసాగర దుర్గామల్లీశ్వరి అమ్మవారిని భక్తులు గాజులతో అలంకరించారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.

– విజయనగరం టౌన్



జాతీయ జెండా రంగుల్లో నీటిని ఫైర్ చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పోలీస్ డాగ్ విన్యాసం

జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ అంబేడ్కర్, ఎస్పీ వకుల్ జిందల్, జేసీ సేతుమాధవన్

మువ్వన్నెల సంబరం

- అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవం
- ఆకట్టుకున్న శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి శ్రీనివాస్



విజయనగరం ఫోర్ట్/విజయనగరం క్రైమ్:

విజయనగరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాయుధ దళాల పోలీస్ కవాతు, వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ శాఖల ప్రగతి ని సూచించే శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. వేడుకల్లో రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయుధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు 74 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. ఎంఎస్ఎం పార్కులను ఏర్పాటు చేసి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాన్ని స్మరించుకోవాలన్నారు. 140 కోట్ల జనాభా కల్గిన భారతావని పరాయిపాలన నుంచి విముక్తి పొందిన నాటి నుంచి నేటివరకు ఎన్నో మైలు రాళ్లను అందుకుందన్నారు. ఆర్థిక, సామాజిక, సేవా రంగాల్లో విశేషమైన ప్రగతిని సాధించిందని తెలిపారు.

2026–27 నాటికి జిల్లాలో అదనంగా 18,515 హెక్టార్లు సాగులోకి తీసుకురావాలని, ప్రకృతి సాగును 15వేల హెక్టార్లకు పెంచాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, ఎమ్మెల్యే అదితిగజపతిరాజు, కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్, జేసీ సేతు మాధవన్‌తో కలిసి ఉత్తమ ఉద్యోగులు, సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు.



పోలీసుల కవాతు



జామి కేజీబీవీ బాలికల ఆపరేషన్ సిందూర్ నృత్య ప్రదర్శన



రాజాం బాలభవనం విద్యార్థుల నెమలి నృత్యం



వియ్యంపేట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలికల గిరిజన నృత్య రూపకం

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శనలు అలరించాయి. ఆపరేషన్ సిందూర్, నెమలి ప్రదర్శనలు ఆసక్తిగా సాగాయి. విజయనగరం, జామి కేజీబీవీలు, ఫోర్ట్ సిటీ స్కూల్, చీపురుపల్లి బాలసదన్, వియ్యంపేట డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కొత్తవలస జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు నృత్యప్రదర్శనలతో దేశభక్తిని చాటిచెప్పారు. వీరిలో జామి కేజీబీవీ బాలికల ఆపరేషన్ సిందూరం ప్రదర్శనకు మొదటి బహుమతి, రాజాం బాలభవన్ విద్యార్థుల నెమలినృత్యప్రదర్శనకు ద్వితీయ బహుమతి, వియ్యంపే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యార్థుల గిరిజన నృత్యప్రదర్శనకు తృతీయ బహుమతులు లభించాయి. పోలీస్ జాగిలాల విన్యాసాలు అబ్బురపరిచాయి. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటల ఆర్పే ప్రయోగాలు అవగాహన పెంచాయి.

ఆర్‌డబ్ల్యూఎస్ శకటానికి ప్రథమ బహుమతి

స్వాతంత్ర్య వేడుకల్లో వ్యవసాయ, సెర్ప్‌గ్రామీణాభివృద్ధి, విద్య, సమగ్ర శిక్ష, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వైద్యారోగ్య, గృహనిర్మాణ, విజయనగరం మున్సిపాలిటీ, పరిశ్రమలు, ముఖ్య ప్రణాళిక, స్త్రీ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా, తదితర శాఖలు తమ ప్రగతిని తెలియజేసేలా శకటాలు ప్రదర్శించాయి. వీటిలో గ్రామీణ నీటి సరఫరా, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ మొదటి రెండు బహుమతులు గెలుచుకోగా జిల్లా పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి శాఖలు తృతీయ బహుమతిని ఉమ్మడిగా అందుకున్నాయి.



గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ శకటం



విజయనగరం నగర పాలక సంస్థ శకటం



వెలుగు గ్రామీణ అభివృద్ధి శకటం



ఏపీఐఐసీ శకటం



పోర్టు సిటీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



దేశభక్తి గీతానికి కొత్తవలస జెడ్పీ హైస్కూల్ విద్యార్థులనృత్యప్రదర్శన



అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్

ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రరాజ్యంగా ఎదగాలి

- విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు
- జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు

విజయనగరం: అనేక సవాళ్లను ఎదుర్కొంటూ అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్న భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రరాజ్యంగా ఎదగాలని ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆకాంక్షించారు. జెడ్పీ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వలసపాలకులను తరిమికొట్టి స్వాతంత్ర్యసాధనలో సమరయోధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనేక కులాలు, మతాలు, జాతులు, భాషలు, సంస్కృతులు కలిసి ఉన్న భారత దేశం ప్రపంచ దేశాల చూపును ఆకర్షించే స్థాయికి ఎదిగిందన్నారు. దేశ పౌరులంతా కలిసిమెలిసి అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అనంతరం కారుణ్యనియామకాల్లో భాగంగా ముగ్గురు జూనియర్ అసిస్టెంట్‌లు, ఇద్దరు ఆఫీస్ అసిస్టెంట్‌లకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు వర్రి నర్సింహమూర్తి, శాంతకుమారి, కెల్ల శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ సీఈఓ బీవీవీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతి కోసమే స్త్రీశక్తి పథకం

విజయనగరం క్రైమ్: మహిళల అభ్యున్నతి కోసమే స్త్రీ శక్తి పథకం ప్రవేశపెట్టినట్టు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మహిళల చదువు, ఉద్యోగం, స్వయం ఉపాధికి ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. జిల్లాలో స్త్రీ శక్తి పథకాన్ని విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఎమ్మెల్యేలు అదితి, నాగమాధవితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యేలతో పాటు పాలవలస యశస్వి, పడాల అరుణ బస్సులో కూర్చొగా ఉచిత టిక్కెట్లను మంత్రి అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ అంబేడ్కర్ మాట్లాడుతూ జిల్లాలో రోజుకి సుమారు 12వేల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయోజనం కలుగుతుందన్నారు. విజయనగరం, ఎస్.కోట డిపోల పరిధిలో 160 బస్సులు ఉన్నాయని, వీటిలో 131 బస్సులను స్త్రీ శక్తి పథకానికి కేటాయించినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో రెడ్డి పావని, డ్వాక్రా మహిళలు సన్యాసమ్మ, పార్వతి మాట్లాడారు. డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జిల్లా ప్రజారవాణా అధికారి జి.వరలక్ష్మి, ఆర్టీసీ ఎంఎం సత్యనారాయణ పాల్గొన్నారు. తొలిరోజు బస్సు ఎక్కేందుకు మహిళలు పోటీ పడడంతో పోలీసులు అదుపుచేయాల్సి వచ్చింది.



విజయనగరం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తోసుకుంటూ బస్సు ఎక్కుతున్న మహిళలు

ఉప్పొంగిన అడారుగెడ్డ



అడారుగెడ్డను దాటిస్తున్న తోటి గిరిజనులు

మక్కువ: వర్షాకాలం వచ్చిందంటే చాలు..ఆ ప్రాంత గిరిజనులు బిక్కుబిక్కుమంటూ అడారు గెడ్డలో రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. కొందరు గెడ్డలో కొట్టుకుపోయి ప్రాణాలు సైతం విడుస్తున్నారు. స్థానికంగా భారీ వర్షాలు లేకపోవడంతో శుక్రవారం గెడ్డ గుండా గిరిజనులు రాకపోకలు సాగించారు. గుంటభద్ర గ్రామానికి చెందిన సుమారు 20 మంది గిరిజనులు పక్క గ్రామానికి వ్యవసాయ పనులు నిమిత్తం వెళ్లారు. పనులు ముగించుకుని తిరిగి గ్రామానికి చేరుకునే సమయంలో ఒడిశాలో కురుస్తున్న వర్షాలకు అడారుగెడ్డ ఒక్కసారిగా ఉప్పొంగింది. గిరిజనులు గెడ్డలో చిక్కుకున్నారు. వీరిని స్థానికులు గమనించి వెంటనే తాడు సాయంతో ఒడ్డుకు చేర్చారు.

అలాగే, గుంటభద్రకు చెందిన కొండతామర మనోజ్ అనారోగ్యం బారిన పడడంతో గ్రామస్తులు కుర్చీలో గెడ్డ దాటించి దుగ్గేరు ఆస్పత్రికి తీసుకెళ్లారు. సాలూరు మండలం పొయ్యిమూ ల గ్రామానికి చెందిన ఓ గిరిజనుడు దుగ్గేరు గ్రామ సమీపంలోని అడారుగెడ్డను ద్విచక్ర వాహనంపై దాటుతుండగా గెడ్డ ఉధృతికి వాహనం కొట్టుకుపోయింది. గిరిజనుడు సురక్షితంగా బయటపడ్డాడు.

క్లుప్తంగా

ఎందరో సమరయోధుల త్యాగఫలం స్వాతంత్య్రం

• ఏపీఎస్పీ కమాండెంట్ మలికా గార్గ్



చింతలవలస ఐదవ ఏపీఎస్పీ బెటాలియన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న కమాండెంట్ మలికాగార్గ్, అధికారులు, సిబ్బంది

డెంకాడ: ఎందరో సమరయోధుల త్యాగఫలం స్వాతంత్య్రమని చింతలవలస ఐదవ ఏపీఎస్పీ కమాండెంట్ మలికా గార్గ్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చింతలవలస ఐదవ ఏపీఎస్పీ బెటాలియన్‌లో శుక్రవారం జాతీయ జెండాను కమాండెంట్ మలికా గార్గ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వందల ఏళ్ల పాటు బ్రిటిష్ బానిసత్వం నుంచి భారతదేశం 1947 సంవత్సరం ఆగస్టు 15న విముక్తి పొందిందన్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను వృథా కానివ్వరాదన్నారు. ఉత్తమ సేవలు కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రసంశా పత్రాలను అందేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు జి.లక్ష్మీనారాయణ, ఎస్.బాపూజీ, డీపీ రమణమూర్తి, అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కొమరాడ: కొమరాడ మండలం విక్రంపురం గ్రామానికి చెందిన వుబ్బిశెట్టి చిట్టిబాబు(62) విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. ఆయన చెప్పిన వివరాలు.. వుబ్బిశెట్టి చిట్టిబాబు తాపీ మేస్త్రిగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం వర్షం కారణంగా పనిలేక వెళ్లలేదు. తన ఇంటి బయట విద్యుత్ వైర్ వేలాడుతుండగా ప్రమాదవశాత్తు తగిలి షాక్ గురై కుప్పకూలిపోయాడు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

అనుమానాస్పదంగా ఎలక్ట్రీషియన్ మృతి



ఘటనా స్థలంలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ సతీష్‌కుమార్

పెందుర్తి: భార్యతో గొడవల నేపథ్యంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన పెందుర్తిలో చోటు చేసుకుంది. సీఐ కేవీ సతీష్‌కుమార్ తెలిపిన వివరాలు.. పెందుర్తి నటరాజ్ థియేటర్ సమీపంలోని నేల బావిలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు శుక్రవారం గుర్తించారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలికి చేరుకున్న సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలోని పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మృతుడు విజయనగరం జిల్లా జామి మండలం మామిడిపల్లికి చెందిన రావురు ప్రసాద్(25)గా గుర్తించినట్లు వెల్లడించారు. ప్రాథమిక సమాచారం మేరకు కొన్నాళ్లుగా భార్యతో వివాదాల కారణంగా తల్లితో స్వగ్రామంలో నివాసం ఉంటున్నాడని తెలిపారు. వృత్తి రీత్యా ఎలక్ట్రీషియన్ అయిన ప్రసాద్ మూడు రోజుల క్రితం పని మీద వెళుతున్నానని తల్లికి చెప్పి, తిరిగి ఇంటికి రాలేదన్నారు. ఈ క్రమంలో ప్రసాద్ ఆత్మహత్యకు పాల్పడ్డాడా? మరేదైనా కారణంతో మృతి చెందాడా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

ఉత్తమ అధికారులు వీరే...



ఎస్.రూపవతి, ఏపీఎంసీడబ్ల్యూ ఆర్ఈఐఎస్ జిల్లా సమన్వయకర్త | జి.హైమావతి, సహాయ సంచాలకురాలు, జీవిత బీమా | ఎం.లక్ష్మణరావు, సూపరింటెండెంట్, ఏపీఈపీడీసీఎల్ | ఎన్.వెంకటేశ్వరరావు, జిల్లా మేనేజర్, ఏపీ మార్క్‌ఫెడ్ | వి.టి.రామారావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి | బి.ఆసయ్య, వికలాంగులు, ట్రాన్స్‌జెండర్ అండ్ సీనియర్ సిటిజన్ల సంక్షేమ సహాయ సంచాలకుడు | జి.వి.ఎస్.ఎస్.రామ మోహనరావు, ఆర్డీవో, బొబ్బిలి | జి.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ, డీఏఆర్

బి.వి.ఎస్.రాంప్రకాష్, జిల్లా అగ్నిమాపక అధికారి | కె.రజిత, సహాయ సంచాలకులు, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ | ఎస్.శారదాదేవి, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు | వీవీఆర్ మూర్తి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ | డాక్టర్ ఎ.రామారావు, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ | యు.మాణిక్యంనాయుడు, జిల్లా విద్యా శాఖాధికారి | కె.శిరీష, జిల్లా అసిస్టెంట్ కమిషనర్, దేవదాయ శాఖ | టీవీ గిరి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ, విజయనగరం

జేఆర్ అప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్, రాజాం | ఎల్.రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్, బొబ్బిలి | పి.నల్లనయ్య, కమిషనర్, విజయనగరం కార్పొరేషన్ | జి.మురళీమోహన్, పథక సంచాలకులు, జిల్లా గృహ నిర్మాణ శాఖ | ఎస్.అప్పలనాయుడు, సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయనగరం | డాక్టర్ ఎస్‌పీ పద్మశ్రీ రాణి, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయకర్త | డాక్టర్ ఎస్.జీవనరాణి, డీఎంహెచ్‌వో | ఎం.రోజారాణి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేక అధికారిణి



బి.రవికిరణ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి | జీవీ చిట్టిరాజు, పథక సంచాలకులు, పట్టణ పేదరిక నిర్మూలన మిషన్ | డాక్టర్ గంటా జనార్దన నాయుడు, ప్రిన్సిపాల్, మహారాజ ప్రభుత్వ సాంస్కృతిక కళాశాల | ఎ.బాలసుబ్రహ్మణ్యం, జిల్లా ఇన్ఫర్మేషన్ అధికారి | బీవీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి | ఎం.శ్రీనివాస్, సూపరింటెండెంట్, పంచాయతీరాజ్ శాఖ | పి.బాలాజీ, విజయనగరం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, జాయింట్ డైరెక్టర్ | ఎస్.జ్యోతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ప్రజారోగ్య శాఖ, విజయనగరం | కె.కాంతిమతి, సూపరింటెండెంట్, ఆర్అండ్‌బీ | ఎస్.కవిత, ఎస్ఈ ఆర్‌డబ్ల్యూఎస్, పారిశుధ్యం | గరుడపల్లి ప్రశాంత్‌కుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి | కె.కుమారస్వామి, జిల్లా టూరిజం అధికారి | డి.మణికుమార్, జిల్లా రవాణా శాఖ కమిషనర్



అవార్డు అందుకుంటున్న పి.సౌమ్యలత, అడిషనల్ ఎస్పీ, పోలీసు శాఖ

విజయనగరం ఫోర్ట్: 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మంత్రి కొండపల్లి శ్రీనివాస వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు

విజయనగరం ఫోర్ట్: భారతదేశ 79వ స్వాతంత్య్ర వేడుకలు స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాలోని వివిధ రంగాల్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించిన 479 మంది ఉద్యోగులకు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు.

ఉత్తమ సేవలందుకున్న ఉద్యోగులు వీరే..

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ : బొడ్డేపల్లి రామకృష్ణారావు, దాట్ల శ్రీనివాస్, చైతన్య వర్మ, పోలుబోతు దుర్గ ప్రసాదరావు.

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం : జి.జయరాం, డాక్టర్ కె.తేజేశ్వరరావు, డాక్టర్ ఎన్.అనురాధ.

జిల్లా వ్యవసాయ శాఖ : కె.భారతి, కె.నీలిమ, ఎం.అనురాధ, బి.కూర్మారావు, బండారు సుధారాణి, ఇజ్జాడ మహేశ్వరరావు, బి.కుమారి, బి.మీనాక్షి మాధురి, గంట నాయుడుబాబు, ఆర్.సందీప్, ఎం.భార్గవి,

వ్యవసాయ శాఖ (ప్రకృతి వ్యవసాయ విభాగం) : రాజాపు మెర్సీ సులోచన, చల్లా కాసులమ్మ.

జిల్లా పశు సంవర్థక శాఖ : డాక్టర్ ఎన్.దామోదరరావు, డాక్టర్ ఎల్.విష్ణు, డాక్టర్ పి.లోకేష్, బీఏ వేంకటేశ్వరరావు, డాక్టర్ ఆర్.శారద, డాక్టర్ ఎం.వి.జగదీష్‌కుమార్, ఆర్.అశోక్‌కుమార్, జి.శ్రీనివాసరావు, ఎం.ఇంజుబాబు, ఇ.వెంకటరమణమ్మ.

గరివిడి పశువైద్య కళాశాల : బి.గిరీష్‌బాబు

విజయనగరం ఆపరేషన్ సర్కిల్ తూర్పుప్రాంత **విద్యుత్ పంపిణీ సంస్థ :** పి.హరి, కె.ప్రసాదరావు, కె.కమల, పి.శ్రీనివాసరావు, ఎస్.విరమణమూర్తి, ఐ.సంతోష్.

ఏపీ ప్రభుత్వ జీవిత బీమా కార్యాలయం : డి.లక్ష్మణరావు.

ఏపీఐఐసీ : వాసిరెడ్డి రాజేష్‌కుమార్

ఏపీఎంఎస్ఐడీసీ: పి. శ్రీనివాసకల్యాణ్

ఏపీఎస్ఆర్‌టీసీ : ఆర్.సత్యం, వై.ముత్యాలు, కె.ఎస్ నారాయణ, ఆర్.బి.నాయుడు, జి.వి.రమణ

ఏపీటీఐడీసీవో: కె.సురేష్

ఆడిట్ : సీహెచ్‌వీ సతీష్, పి.హ్యాపీ అపూర్వ

బీసీ కార్పొరేషన్ : డి.రమణమ్మ,

బీసీ వెల్ఫేర్ : పి.కన్నంనాయుడు, ఎ.గణపతి

జిల్లా పౌర సరఫరాల శాఖ : కె.తిరుపతిరావు, రౌతు శంకరరావు, ఆర్.సునీత, కె.సతీష్, ములగాపు రాంబాబు

కమర్షియల్ ట్యాక్స్: వి.చంద్రకళ, డి.వి.రమణ, బి.మధు, ఆర్.సురేష్‌కుమార్ టి.వి.డి.శ్రీనివాసరావు

సహకార శాఖ : బి.మురళీధరరావు

విభిన్న ప్రతిభావంతులు : ఎస్.మణి

డీపీఆర్‌వో: యం.మల్లేశ్వరరావు, పి.మురళీప్రసాద్, ఎ.నిహార్

అగ్నిమాపక శాఖ: వి.సోమేశ్వరరావు, టీఎస్ఎస్ జనార్దన్‌రావు, కె.శివకృష్ణ, కె.గౌరీశ్వరరావు, ఎస్.రామారావు, డి.రవికుమార్

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (వెలుగు): కె.సావిత్రి, ఎస్.రాజ్‌కుమార్, జి.సీతారామయ్య, వి.విశ్వేశ్వరరావు, పి.దుర్గాప్రసాద్, యు.జగన్‌మోహన్‌రావు, కె.మంగమ్మ, ఎ.కోటేశ్వరరావు, డి.భవాని, డి.సూర్యనారాయణ, వి.నారాయణరావు, కె.నరసింహమూర్తి, వి.సుధాకర్, జి.సత్యనారాయణ, ఎస్.జగ్గన్నగారినరేష్, వై.రమ.

డీఆర్‌డీఏ, జిల్లా సమైక్య : ఆర్.ప్రసాద్, తిరుమలరాజు లక్ష్మి

ఔషధ నియంత్రణ పరిపాలన : ఆర్.లలిత

జిల్లా నీటి యజమాన్య సంస్థ : ఎస్.జగదీశ్వరరావు, పి.అప్పారావు, ఎల్.వి.ప్రసాద్, బి.కృష్ణవేణి, వై.జనార్దనరావు, కె.వరలక్ష్మి, బి.కళ్యాణచక్రవర్తి, వడగ సాయి, కె.మంగాకుమారి, కె.ముత్యాలమ్మ, పి.వెంకటరమణ, టి.మాధవికుమారి

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ, గురుకుల విద్యాలయాల సంస్థ : కె.ఎం.పి.నారాయణరావు

విద్యా శాఖ : కె.వెంకటరమణ, యు.ఎస్.ఎన్.మూర్తి, సీహెచ్ భాస్కరరావు, బి.సాయిచక్రధరరావు, జి.సుజాత, డి.రాము, వి.మల్లేశ్వరరావు, ఎస్.రవీంద్ర, ఎస్.రాంబాబు, సీహెచ్ శేషాద్రి సోమయాజులు, ఎల్.అప్పారావు, కె.ధనలక్ష్మి, ఎం.అనంతరావు.

సమగ్రశిక్ష: యు.నాగేంద్రకుమార్, జి.భవాని, డి.జానకి, ఎం.ఆదిలక్ష్మి, జి.సుస్మిత, ఆర్. తులసీ, ఎస్.అప్పలకొండ

ఇంటర్మీడియట్ శాఖ: కోరాడ రమణ

జిల్లా ఉపాధి కార్యాలయం : ఎస్.మౌనికసాయిశ్రీ

దేవదాయ శాఖ: ఎస్.రాజకుమారి

మత్స్య శాఖ: పి.ఏకలవ్య

అటవీ శాఖ: వి.వి.ఎస్.ఎస్.రాజు, కెవిఎస్.రాజు

భూగర్భ జల శాఖ: ఆర్.సత్యం, టి.కిరణ్‌కుమార్ పట్నాయక్, డి.రాము, జె.నారాయణరావు, పి.భువనశ్రీకాంత్

గ్రామ వార్డు సచివాలయ శాఖ: పి.చందన, సిహెచ్.లక్ష్మునాయుడు, లోకిరెడ్డి చంద్రకిరణ్, జి.సంతోష్ అనిల్‌కుమార్, జి.వెంకటరమణ, ఎస్.వెంకటసుగుణ సుందరి, ఎం.శ్రీనివాసరావు, కె.వెంకటరమణ, ఎం.కనకపూర్ణిమ, సీహెచ్ శ్రీను, షేక్ అబ్దుల్ భాషిత్, టి.ప్రవీణ్, షేక్ మదీనావల్లీ, సిహెచ్.రవికుమార్, సీహెచ్ శైలజ, వి.సుధీర్, జి.సునీత, ఎన్‌పద్మ, కె.అనూహ్య, సీహెచ్ కుసుమకుమారి, టి.కీర్తిప్రియ, వి.శ్వేత

చేనేత, జౌళి శాఖ: జి.వసంతసాయి, కె.రాణి.

వైద్య ఆరోగ్య శాఖ : డాక్టర్ కె.రాణి, డాక్టర్ వీఎస్‌కే రఘువంశీ, ఎస్.సత్యనారాయణ, చాముండేశ్వరి, జి.వెంకటేశ్వరరావు, కె.మల్లేశ్వరరావు, వీఎస్ భవాని, సీహెచ్ బాల, బి.శాంతి, డి.శ్వేత, ఎ.తాతారావు, ఆర్‌హెచ్ వీఎస్ రమాదేవి, ఎస్.శిరీష, జి.లలిత.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి: డాక్టర్ పద్మలత, డాక్టర్ సుధారాణి, ఎం.చక్రధర్, జీవి.సీతారాం

ప్రభుత్వ వైద్య కళాశాల: డాక్టర్ బసుమిత్రాదాస్, డాక్టర్ డి.అన్నపురాణా, డాక్టర్ ఎస్.ఝాన్సీ.

108 : జి.బంగారుతల్లి, జి.జగన్నాధరావు.

ఉద్యాన శాఖ: పి.పద్మ, ఎస్. వెంకటరత్నం, జోత్స్న రాణి.

హౌసింగ్ : జీవి.రంగారావు, సీహెచ్ శ్రీనివాసరావు, సీహెచ్ సత్యనారాయణ, ఎస్.శ్రీనివాసరావు

జిల్లా పరిశ్రమల కేంద్రం: కె.వి.రమణమూర్తి.

కార్మిక శాఖ: జి.ఎల్లాజీరావు.

లీడ్ బ్యాంక్: ఎస్.సబితకుమారి, కె.హేమలత, వి.కిరణ్‌బాబు, ఎస్.సునీల్, జి.విజయకృష్ణ, ఎం.విజయకుమార్, జి.నాగార్జున, కె.సుధాకర్.

మార్కెటింగ్ శాఖ: టి.వి.రమణమూర్తి.

నగరపాలక సంస్థ: కె.అప్పలరాజు, పి.సత్యవెంకట వరప్రసాద్, డి.వెంకటసత్య సుధాకర్, డి.సింహాచలం, ఎస్.హరిబాబు, పి.రామకృష్ణ, ఎ.జగదీష్ కుమార్, ఎం.ప్రేమ్‌హరికృష్ణ.

పురపాలక సంఘం (బొబ్బిలి): ఎం.జగన్‌మోహన్ రావు, ఎస్.కిషోర్‌కుమార్.

మెప్మా: జి.రాము, వి.వరప్రసాద్, కె.ప్రమీల, ఎం.తిరుపతినాయుడు, బి.పోలినాయుడు, జి.సుజాత.

ఎం.ఆర్ సంస్కృత కళాశాల: ఎస్.రాధాకృష్ణ, ఎ.శ్రీనివాసులు

ఎస్ఐసీ: బి.సత్యనారాయణ, ఎస్.శ్రీధర్

సెడ్ క్యాప్: బి.దుర్గాప్రసాద్

జిల్లా పరిషత్: ఎం.రాధిక, ఎస్.అప్పారావు, బి.కళ్యాణి, జి.భాస్కరరావు.

జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం: బి.సురేష్ , ఆర్.వాణిశ్రీ, కె.వి.ఎస్‌కుమార్, వై.సింహాచలం, ఆసియాబేగం, పి.రామకృష్ణ, ఎం.రవీంద్రకుమార్, ఎం.లోకేష్, చీడి అప్పారావు, పి.దిలీప్, పి.కోటేశ్వరరావు, డి.మహంకాళి, ఎం.కృపానందం, జి.గంగమ్మ.

పీఆర్ ఇంజినీరింగ్ విభాగం : డి.ప్రసాదరావు, ఎం.శ్రీనివాసరావు, యు.వరహాలరాజు, పి.రుక్మాంగదనాయుడు, వేణు, పి.వెంకటరమణ, పి.కిషన్.

ప్రణాళిక శాఖ: సుజన్‌కుమార్, ఎన్.భానుమూర్తి, బి.మణీంద్రవర్మ, రిజ్వాన్ బేగం, ఎస్.ప్రసాద్ బాబు, ఎ.పవన్‌తేజా, వి.రాజారవితేజ, సిహెచ్ అరుణ, డి.రవికుమార్ .ఏ.నరేష్,జి.వేణు,సిహెచ్ రాజకుమార్, జి.శ్రావణ్‌కుమార్.

పోలీస్ శాఖ: జి.భవ్యరెడ్డి, ఎం.వీరాకుమార్, ఎల్.అప్పలనాయుడు, జి.శంకరరావు, జి.సుధాకర్, సిహెచ్.సూరినాయుడు, టి.శ్రీనివాసరావు, డి.సురేంద్రనాయుడు, వి.కుమార్, వి.పాపారావు, వి.ప్రసాదరావు, పి.నారాయణరావు, షేక్ శంకర్, ఎస్.రవి, ఎ.రాజేష్, ఎ.రామకృష్ణ, బి.మురళీమోహనరావు, టి.రామకృష్ణ, కె.అప్పారావు, ఎం.మాలతి, జె.దేవి, పి.జనార్ధనరావు, ఎస్.నాగాదిత్యం, వి.అప్పారావు, హెచ్.దాస్, ఎం.ప్రసాదరావు, జి.సత్యంనాయుడు, డి.లక్ష్మణమూర్తి, జి.నాగేంద్రప్రసాద్, డి. శ్రీనివాస్, సిహెచ్.శేషాద్రి, జి.అనంతరావు, ఐ.సురేష్‌కుమార్, జి.రామరాజు, ఎస్.చంద్రినాయుడు, కె.త్రినాధరావు, కె.దంతేశ్వరరావు, పి.కాంతారావు, బి.రాంబాబు, ఎస్.గౌరీశంకర్, సీహెచ్ ప్రతాప్, ఎ.రమేష్‌బాబు, పి.సల్మా, కె.దాలిబాబు, ఎం.పోతురాజు, కె.ఎర్రంనాయుడు, ఏ.సంతోష్, డి.సూర్యనారాయణ, ఠ్ శివరావు, పి.తిరుమలరావు, పి.నాగరాజు, టి.ఉమామహేశ్వరరావు, పి.ఈశ్వరరావు, పి.శ్రీనివాసరావు, పి.సురేష్, ఎం.అనిల్, ఎం.గణేష్, బి.వాసుదేవరావు, ఎం.నర్సింహులు, డి.రాము, జి.గౌరీశంకరరావు, కె.కృష్ణమూర్తి, కె.సత్యారావు, డి.రాంబాబు, జిపి.నాయుడు, పి.నరసింహరావు, ఎం.నాగమణి, బి.ప్రమీల, ఎస్. శ్రీనివాసరావు, డి.విజయకుమార్, ఎస్.వి.రమణ, సీహెచ్‌వీ రమణ, టి.కేశవరావు,బి.మాదవరావు, కె.రమేష్, పి.తులసీరావు, రమణమూర్తి, కేశవరాము, టి.జగదీశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు, బి.రామారావు, డి.ప్రకాశరావు, కె.అప్పలనాయుడు, ఎస్.నారాయణరావు, జె.బాలాజీ, బి.కిషోర్, ఎస్.గన్నయ్య, కె.రమేష్, ఎం.సోమనాథ్, పి.అప్పారావు, ఎం.గంగులు, బి.గోపాలరావు, సీహెచ్ గణపతి, సీహెచ్ శ్రీనివాసరావు, సీహెచ్ సింహాద్రి అప్పడు, కె.టి.తేజ, జి.సాయికుమార్, పి.కూర్మారావు, ఎ.గణేష్, ఎం.సన్యాసినాయుడు, ఎం.సరస్వతి, కె.గాయత్రి, పి.మధుసూధనరావు, పి.నీలవేణి, కె.అరుణకుమారి.

5వ బెటాలియన్: జి.సంపత్‌రావు, రవికుమార్, టి.శ్రీనివాస్, జి.వెంకటరమణ, జి.ఈశ్వరరావు, కెవి.నాయుడు, పి.జగదీష్, ఎం.నరేష్‌కుమార్, జి.వెంకటేష్, ఎం.గోపాలరావు, ఎస్.రాజు.

ఎక్సైజ్ శాఖ: ఎ.శ్రీరంగందొర, జి.రాజశేఖరనాయుడు, ఆర్.రాజ్‌కుమార్.

ప్రజారోగ్య సాంకేతిక శాఖ: బి.నాగేశ్వరరావు, టి.రామకృష్ణ, ఐ.భాస్కరరావు, కె.రాములమ్మ

రెవెన్యూ శాఖ: ఎస్.కూర్మనాధరావు, ఎం.శ్రీను, ఆర్ ఈశ్వరమ్మ, బి.సంతోష్‌కుమార్, సునీత పొన్నాడ, వి.రాజేశ్వరరావు, బి.ప్రకాశరావు, పి.రమేష్, కె.గిరిధర్, కోట అప్పారావు, బి.ప్రసాద్, టి.రత్నకుమారి, వి.నీలిమ, ఎస్.దివ్యకిషోర్, జి.రవికిరణ్, సిహెచ్.సత్యనారాయణ, ఎం.కృపారావు, ఎస్.గౌరీ, కె.ప్రవీణ్‌కుమార్, గంటా కృష్ణ, ఎం.ధర్మశాస్త్రనాయుడు, ఎస్.వైష్ణవి, ఎల్.విజయలక్ష్మి, బి.శ్రీనివాసరావు, ఎం.అప్పలరాజు, జి.లక్ష్మణ, కె.సన్యాసిరావు, కె.రమేష్, పి.నాగలక్ష్మి, సీహెచ్ సత్యం, ఎం.మనీషాచౌదరి, ఆర్ భూలోకం, షేక్ ఆజీం, బోని త్రిమూర్తులు, డి.సూర్యకళ, సిహెచ్ గణపతిరావు, డి.ప్రసాద్, ఎస్.మధు, ఎస్.వి.రమణ, మహమ్మద్ జహీర్, ఆర్ కృష్ణ, వి.గుప్తా, కె.సత్తిబాబు, సీహెచ్ రాజేశ్వరి, ఎ.కృష్ణారావు, ఎస్.సుబ్రహ్మణ్యం, కె.సురేష్, బి.కిషోర్.

ఆర్ఎంవీ: ఎం.జేమ్స్, ఆర్.రవికుమార్, ఆర్.విక్రమ్‌కుమార్.

ఆర్‌డబ్ల్యూఎస్: ఎం.తిరుపతినాయుడు, డీఎస్ శేఖర్‌రావు, ఎం.హేమంత్‌కుమార్, బి.హరీష్‌కుమార్.

జిల్లా సైనిక సంక్షేమ శాఖ: సుమతి.

పట్టు పరిశ్రమ: ఆర్.లలిత.

నైపుణ్య అభివృద్ధి, శిక్షణ శాఖ: పవన్‌కుమార్.

సోషల్ వెల్ఫేర్: పి.మీనాక్షి, బి.చంద్రినాయుడు, డి.అనూరాధ.

స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ: బిజిఎస్‌వి.ప్రసాద్, పతివాడ సురేష్.

సబ్ జైలు: పి.అప్పారావు, పి.వెంకటసత్యం, ఎం.శ్రీదేవి.

సర్వే శాఖ: ఎ.మన్మధరావు, బి.జ్యోతి,వై.పున్నయ్య, పి.సురేష్‌కుమార్, జె.తేజ, పి.మణికంఠ, ఎన్. మౌనిక, టి.అశోక్, బి.పృధ్వీరాజ్, యు.ప్రదీప్, ఎస్.అప్పలరాజు, బి.నాగరాజు

రవాణా శాఖ: వి.వెంకటరావు, ఎం.లత, పి.వెంకటరెడ్డి, కె.రామలక్ష్మి

ట్రెజరీ: ఎస్.సురేష్‌కుమార్, సీహెచ్ రమేష్‌బాబు, ఎస్.తులసీ ప్రసాద్

గిరిజన సంక్షేమ శాఖ: పి.నాగమణి

విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్: బి.సింహచలం, ఆర్ రవిప్రసాద్, ఎ.కామేశ్వరరావు

ఐసీడీఎస్: జి.హిమబిందు, జి.ప్రసన్న, ఎస్.ఆరుద్ర, కె.రమణమ్మ, జి.ప్రమీలాదేవి, లక్ష్మి, విజయలక్ష్మి, వై.పద్మావతి, వరలక్ష్మి.

కొత్తవలసను ముంచెత్తిన వాన

• జలమయమైన రైల్వే అండర్ బ్రిడ్జీలు
• కొత్తవలస జంక్షన్ జలమయం

కొత్తవలస : మండలంలోని శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఇంత పెద్ద వర్షం గతంలో ఎన్నడు కురవలేదని స్థానికులు పేర్కొన్నారు. ఏకధాటిగా రెండు గంటలకు పైగా వర్షం కుండపోతగా కురవడంతో రైల్వే అండర్ బ్రిడ్జీలు, కొత్తవలస జంక్షన్ జలమయమమయ్యాయి. ముఖ్యంగా కొత్తవలస జంక్షన్ సమీపంలో నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తిగా వర్షం నీటితో నిండిపోయింది. ఈ వరద నీటిని అరికట్టేందుకు ఇటీవల సుమారు రూ 3.కోట్లతో నిర్మించిన పై కప్పు నిరుపయోగంగా మారింది. బ్రిడ్జి నీటితో నిండిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. అలాగే కొత్తవలస - విజయనగరం, కొత్తవలస - విశాఖపట్నం రోడ్డు పూర్తిగా వర్షం నీటితో నిండిపోయాయి. కొత్తవలస రైల్వే స్టేషన్‌ను సైతం వర్షం నీరు ముంచేసింది.



కొత్తవలస- విజయనగరం రోడ్డులో నిలిచిపోయిన వర్షపు నీరు



కొత్తవలస - విశాఖపట్నం జాతీయ రహదారిపై వర్షపు నీరు



కొత్తవలస రైల్వే అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోవడంతో రాకపోకలకు అవకాశం లేకపోవడంతో నిలిచిపోయిన జనం



వర్షం నీటితో నిండిపోయిన కొత్తవలస రైల్వే బ్రిడ్జి

ఎక్సైజ్ అధికారులకు ప్రశంసాపత్రాలు



అమరావతిలో ప్రశంసాపత్రాలు అందుకున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది

విజయనగరం టౌన్: ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది అమరావతిలో శుక్రవారం జరిగిన జెండాపండగలో రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వారిలో విజయనగరం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ పైడి రామచంద్రరావు, సూపరింటెండెంట్ జీవన్ కిశోర్, రాజాం హౌస్ ఆఫీసర్ ఆర్.జైభీమ్, విజయనగరం ఎక్సైజ్ ఎస్ఐ సీహెచ్ రాజశ్రీ, నెల్లిమర్ల కానిస్టేబుల్ సీహెచ్.సంతోష్ పార్వతీపురం టాస్క్‌ఫోర్స్ కానిస్టేబుల్ పి.పావని ఉన్నారు. వీరికి జిల్లాకు చెందిన అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

వీరఘట్టం: ఆర్థిక సమస్యలతో కె.రామకృష్ణ తోటపల్లి డ్యామ్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్.ఐ జి.కళాధర్ శుక్రవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు గ్రామానికి చెందిన రామకృష్ణ కొన్ని సంవత్సరాలుగా ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్నాడు. వాటి నుంచి బయటపడలేక ఆత్మహత్య చేసుకున్నట్టు అతని భార్య సంతోషి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చెప్పారు. ఈ నెల 11న తోటపల్లి డ్యామ్‌లో దూకిన రామకృష్ణ శుక్రవారం ఉదయం తోటపల్లి ఎడమ కాలువలో ఒకటవ బ్రాంచ్‌లో కడకెల్ల సమీపంలో మృతదేహమై తేలాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

చికెన్

బ్రాయిలర్

లైవ్	డెస్‌డ్	స్కిన్‌లెస్
₹123	₹216	₹226